# నేడు గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లను పూర్తిచేసి సర్వం సిద్ధం చేశారు. 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ కెవెట్రిసెల్వి హాజరై ఉదయం9 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. అనంతరం పోలీస్ పెరేడ్‌ను పరిశీలించి తిరిగి వేదిక చేరుకొని పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి గణతంత్ర దినోత్సవ సందేశం ఇస్తారు. గణతంత్ర వేడుకల్లో జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై రూపొందించిన అలంకృత శకటాలు సిద్ధంగా ఉన్నాయి.గౌరవ అతిథులు, విశిష్ట అతిథులు,స్థానిక ప్రజాప్రతినిధులు,జిల్లా అధికారులు, ప్రజలు వేడుకలను తిలకించేందుకు వీలుగా ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేశారు.


# సూర్య

నేటి దినపత్రిక

18వ

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,26 జనవరి 2025 — 8 పేజీలు






# కొల్లేరు ప్రజలు అధైర్య పడవద్దు

- తుది శ్వాస వరకు పోరాటం - పర్యావరణానికి ప్రజలు వ్యతిరేకం కాదు
- సమావేశంలో ఎంపీ మహేష్,ఎమ్మెల్యేలు డా.కామినేని,చింతమనేని,ధర్మరాజు, ఎమ్మెల్సి జయమంగళ,కొల్లేరు నేతలు, ప్రజలు హాజరు

**కైకలూరు,మేజర్‌న్యూస్:** సుప్రీంకోర్టు ఆదేశాలతో కొల్లేరు ప్రజలు అధైర్య పడవద్దని పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ అన్నారు. శనివారం కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా నందు కొల్లేరు ప్రజల ఐక్యత వర్ధిల్లాలి అని సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత రాష్ట్ర వడ్డీ సాధికారిక కన్వీనర్ భలే యేసు రాజు వహించారు. ఈసమావేశానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్, కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మ రాజు,ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ముఖ్య అతిథులుగాహాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ కొల్లేరు ప్రజలు ఎవరూ కూడా అధైర్య పడవద్దని,ప్రభుత్వం మనదే అని భరోసా ఇచ్చారు. అధికారులు మాట వినకపోతే మాటవినేలా తీసుకొస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు - తరువాయి 2లో..

### 85 లక్షల టన్నుల చెత్తని

# క్లియర్ చేసేందుకు కృషి

- ఒక్క ఏలూరులోనే 60 వేల టన్నుల చెత్తని వదిలి వెళ్లిన గత ప్రభుత్వం
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్





**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రస్తుతం ఏలూరు నగరంలో రోజుకి 103 మెట్రిక్ టన్నులచెత్తబయటకి వస్తుందని అందులో తడి చెత్త 60 టన్నులు వస్తే పొడి చెత్త 43 టన్నులు వస్తుందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ అన్నారు. అలాగే గత వైసిపి ప్రభుత్వ పాలకులు రాష్ట్ర వ్యాప్తంగా 85 లక్షల టన్నుల చెత్తని వదిలివెళ్తే ఒక్క ఏలూరులోనే 60 వేల టన్నుల చెత్తని వదిలి వెళ్లారని పట్టాభిరామ్ మండిపడ్డారు. శనివారం ఏలూరు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్థానిక ఎంఎల్ఏ బడేటి రాధాకృష్ణయ్య ,మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు,మునిసిపల్ కార్పొరేషన్ చైర్మన్ కే.భాను ప్రతాప్ ఇతర అధికారులతో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సమీక్ష నిర్వహించారు. తడి చెత్తని ప్రాసెస్‌చేసి వర్మి కంపోస్టుగా మార్చిన తర్వాత దానిని బ్యాగింగ్ చేసి మార్క్ ఫెడ్ ద్వారా రైతులకి - తరువాయి 2లో..





# దళితులకు రాజ్యాధికారం కోసం 'సూర్య' నిరంతర కృషి

- ప్రభుత్వ విప్ నాయకర్, స్వర్ణాంధ్ర యాజమాన్యం

**నర్సాపురం,మేజర్‌న్యూస్:** జనాభా ప్రాతిపదికన దళితులు రాజ్యాధికారం చేపట్టాలని, ఆ దిశగా అడుగులు వేస్తూ సూర్య దినపత్రిక ఆవర్గాల అభ్యున్నతి కోసం కృషిచేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడినాయకర్, స్వర్ణాంధ్ర విద్యాసంస్థల కోశాధికారి కొండవీటి త్రినాధ్ లు అన్నారు. శనివారం సూర్య దినపత్రికడైరీని వారు ఆవిష్కరించారు. - తరువాయి 2లో..

# యువత బంగారు భవిష్యత్తు కోసం సిఎం కృషి

- ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- జాబ్ మేళాలో 540 మందికి నియామక పత్రాలు
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రానున్న ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. శనివారం పాలకొల్లు ఛాంబర్సు డిగ్రీకళాశాల ప్రాంగణంలో ఏపి రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, నేషనల్ కెరీర్ సర్వీస్, బి.ఆర్.ఆర్, జికెఆర్ ఛాంబర్స్ డిగ్రీ,పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఉద్యోగ దిక్సూచి మెగా జాబ్ మేళాలో మంత్రి రామానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వివిధ కంపెనీల ఎంపికైన నిరుద్యోగ యువతీ,యువకులను పలకరించి, యోగ క్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. - తరువాయి 2లో..

# త్రివర్ణ పతాక రంగులతో సర్వాంగ సుందరంగా కలక్టరేట్




**ఏలూరు,మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏలూరులోని జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని త్రివర్ణ పతాక రంగులతో కూడిన విద్యుత్ దీపకాంతులతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.ఎల్సిడి డిస్లే బోర్డు ఏర్పాటు చేశారు. ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి.సాల్మన్ రాజు ఆధ్వర్యంలో విద్యుత్ దీపాల అలంకరణతో తీర్చిదిద్దిన కలెక్టరేట్‌ను పలువురు ప్రజలు సందర్శించి సెల్ఫీలు తీసుకున్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పూర్తి

**భీమవరం,మేజర్‌న్యూస్:** పట్టణంలోని కలెక్టరేట్ గ్రౌండ్‌లో జనవరి26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను శనివారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఏర్పాట్లలో భాగంగా మూడు పెద్ద డయాస్‌లు, రెండు చిన్న డయాస్ లు, ఒక గ్యాలరీ, 18 స్టాల్స్, వివిధ శాఖలకు సంబంధించి 9 శకటాలను ఏర్పాటు చేశామన్నారు.వేడుకల సందర్భంగా ప్రభుత్వ పథకాలు ప్రతిబింబిం చేలా శకటాలు, స్టాల్స్ ఏర్పాట్లు చేయడం జరుగుచున్న దన్నారు. గణతంత్ర దినోత్సవం వేడుకల్లో ప్రోటోకాల్ ను అనుసరించి సీటింగు ఏర్పాట్లను, స్టేజీ ఏర్పాట్లు, త్రాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాట్లు చేశామన్నారు. - తరువాయి 2లో..

# కొల్లేరు ప్రజలు అధైర్య పడవద్దు

మొదటిపేజి తరువాయి

నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లతో సమావేశం ఏర్పాటు చేసి ఇంప్లీడ్ పిటిషన్ వేసేలా ప్రభుత్వం అనుమతి ఇచ్చేలా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కృషి చేస్తే కొల్లేరు ప్రజల తరపున సుప్రీంకోర్టులో పోరాడతానన్నారు. ఎమ్మెల్యే కామినేని మాట్లాడుతూ తన తుది శ్వాస వరకు కొల్లేరు కోసం పోరాడుతానని పర్యావరణానికి కొల్లేరు ప్రజలు వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కొల్లేరు గురించి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణంతో పాటు మానవ మనుగడ కూడా అవసరమని గుర్తించాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను పాటిస్తూ కొల్లేరు ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ కొల్లేరు లోని ప్రజాప్రతినిధులు అందరూ కలిసి మీ వాదనలు వినిపిస్తామన్నారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామన్నారు. ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ ఇల్లు కాలిపోయిన తర్వాత గంటల కారు వస్తే ప్రయోజనం ఏమీ ఉండదని కాబట్టి కొల్లేరు ప్రజల తరపున ప్రభుత్వం తక్షణమే ఇంప్లీడ్ పిటిషన్ వేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కామినేని డిప్యూటీ స్పీకర్ కు ఫోన్ చేసి కొల్లేరు విషయంపై ప్రస్తావించగా దానికి బదులుగా ప్రభుత్వం ద్వారా సుప్రిమ్ కోర్టు ఇచ్చిన తీర్పులోని ప్రతి పదాన్ని గమనించి సమాధానం ఇచ్చేలా కృషి చేద్దామని రఘురామ కృష్ణంరాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ రావు,సైదు సత్యనారాయణ,కొల్లి (బాబి)వరప్రసాద్, జయమంగళ సుబ్బరాజు, ముంగర మల్లికార్జునరావు, ఘంటసాల వెంకటలక్ష్మి,సముద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

# 85 లక్షల టన్నుల చెత్తని క్లియర్ చేసేందుకు కృషి

మొదటిపేజి తరువాయి

అందిస్తామని అలాగే పొడి చెత్తలో వచ్చిన ప్లాస్టిక్,పేపర్ నీ కొనడానికి ప్రైవేట్ ఏజెన్సీలు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఇందులో డ్వాక్రా మహిళల్ని కూడా భాగస్వాముల్ని చేసి వారికి ఆర్థిక ప్రయోజనం కలిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అలాగే స్థానిక ఎంఎల్ఏ కోరిక మేరకు ఏలూరులో ఉన్న శానిటేషన్ ఉద్యోగుల కొరత గురించి మునిసిపల్ శాఖా మంత్రి నారాయణ అలాగే సిఎండిఎతో మాట్లాడి పరిష్కరిస్తామని, చెత్త తొలగింపుకి అవసరమైన కాంపాక్టర్,స్వీపింగ్ వెహికల్స్ నీ కూడా అందిస్తామని పట్టాభిరామ్ హామి ఇచ్చారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చంద్రబాబు దిశా నిర్దేశం మేరకు గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వదిలి వెళ్లిన 85 లక్షల టన్నుల చెత్తని క్లియర్ చేసే పనిని ప్రధాన కార్యాచరణ గా పెట్టుకుని ముందుకు వెళున్నామని అన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ మీద ప్రజలకున్న చెడు అభిప్రాయం పోగొట్టే విధంగా మోడరన్ టాయిలెట్స్ అందుబాటులోకి తీసుకొస్తామని త్వరలో ఒక నూతన ఏలూరుని మనం చూడబోతున్నామని అందుకు తగిన పూర్తి సహకారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి ఉంటుందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ హామీ ఇచ్చారు.

## యువత బంగారు భవిష్యత్తు కోసం సిఎం కృషి

మొదటిపేజి తరువాయి

నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేసి, మంత్రి రామానాయుడు వారికి అభినందనలు తెలియజేశారు. తక్కువ ఫీజులతో సేవాతత్వంతో ఛాంబర్స్ కాలేజీ కార్పొరేటు స్థాయి ధీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్న కళాశాల పాలకవర్గాన్ని, అధ్యాపకులను మంత్రి రామానాయుడు అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచస్థాయి సాంకేతికతను,పరిశ్రమలను, పారిశ్రామికవేత్తలను రాష్టానికి తీసుకువచ్చి యువతకు బంగారు భవిష్యత్తు అందించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకుని రాష్ట్రానికి,దేశానికి మంచి సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసి రాజు,జిల్లా స్కిల్ డెవలప్మెంటు అధికారి పి.లోకమాన్, జిల్లా ఎంప్లాయిమెంటు అధికారి బి.వరలక్ష్మి, తహశీల్దారు వై.దుర్గా కిషోర్,ఛాంబరు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె.వి.ఆర్. నరసింహా రావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంటు కె.వి సీతారామ రాజు, వైస్ ప్రెసిడెంటు తటవర్తి కృష్ణమూర్తి, కోశాధికారులు ఆర్.ప్రవీణ్ భాను,మామిడి వెంకటేశ్వర రావు (బాబు), కార్యదర్శి కె.నాగేంద్ర కుమార్,కళాశాల ప్రిన్సిపాల్సు డి.వెంకటేశ్వర రావు,టి.ఓల్గా, వివిధ కంపెనీల ప్రతినిధులు,వారి టెక్నికల్ బృందం,నిరుద్యోగ యువత వారి తల్లితండ్రులు,కళాశాల అధ్యాపకులు,నాన్ టీచింగు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ వివేక్‌కు షీల్డ్ బహుకరణ



ఏలూరు,మేజర్ న్యూస్: జలతరంగిణి క్రీడోత్సవాల లో భాగంగా క్రికెట్ మ్యాచ్ ఇరిగేషన్ సర్కిల్ఏలూరు టీం, ఎల్ ఎం సి టీం మధ్య జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన ఎల్ ఎంసీ టీం12 ఓవర్ల లో 134 పరుగులు చేశారు. తర్వాత బ్యాటింగ్ చేసిన ఏలూరు టీం 78 పరుగులు చేశారు. రన్ రేట్ ఆధారంగా ఏలూరు జట్టు ఫైనల్ కి చేరింది. ఈ మ్యాచ్ లో అత్యధికంగా 33 పరుగులు చేసిన రవి కిషోర్ ని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపిక చేసి షీల్డ్ ని బహుకరించిన జలతరంగిణి కన్వీనర్ చోడగిరి శ్రీనివాస్. అనంతరం జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్. ఇరిగేషన్ సర్కిల్., ఆర్ ఎం సి సర్కిల్ ఏలూరు టీం ,ఐ సి విజయవాడ హెచ్ ఓ డిటీం మధ్య జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన ఏలూరు టీం..12 ఓవర్లలో 114 పరుగులు చేశారు. తర్వాత బ్యాటింగ్ చేసిన విజయవాడ టీం115 పరుగులు చేసి జలతరంగిణి జోన్ 2 విజేతలు గా నిలిచారు. ఈ మ్యాచ్ లో అత్యధికం గా 44 పరుగులు చేసిన వివేక్ ని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపిక చేసి షీల్డ్ ని బహుకరించిన జలతరంగిణి కన్వీనర్ చోడగిరి శ్రీనివాస్,ఈ కార్యక్రమంలోజలవనరుల శాఖ ఇంజినీర్లు. ఉద్యోగులు పాల్గొన్నారు. కృష్ణా ఈస్టర్న్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కొడాలి బాబు. పాల్గొని విజయవాడ టీం కి కెప్టెన్ గా వ్యవహరించారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పూర్తి

మొదటిపేజి తరువాయి

విద్యుత్తు సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని, ప్రత్యామ్నాయంగా జనరేటరు కూడా ఏర్పాటు చెయ్యాలని విద్యుత్తు శాఖ అధికారులను ఆదేశించామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం, మాస్కులు, సానిటైజర్స్, ఓఅర్ యస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు, అంబులెన్స్ సేవలు సిద్దం చేశామన్నారు. వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేలా సమన్వయంతో పని చేయాలని కోరారు. వేడుకలలో భాగంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రేక్షకులు వీక్షించేలా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామన్నారు. వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొననున్న దృష్ట్యా తగిన విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వేడుకలను ఎక్కువ మంది ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏర్పాట్లు కట్టు దిట్టంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఏర్పాట్లు పరిశీలన సందర్భంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు వున్నారు.

## ఓటర్ దినోత్సవం ర్యాలీ..

**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్** : ఓటు హక్కు పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నగర పంచాయతీ కమిషనర్ సత్యనారాయణ సూచించారు. శనివారం 15వ జాతీయ ఓటరు దినోత్సవం సం దర్భంగా ఏలేశ్వరం నగర పంచాయతీ నందు సీనియర్ సిటిజన్ ఓటర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎస్ఐ సుబ్బారెడ్డి, ఎలె క్షన్ బిఎల్ఓలు, వార్డ్ కార్యదర్శులు ఆరోగ్య కార్యకర్తలు, కార్యాల యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు రాజ్యాధికారం కోసం 'సూర్య' నిరంతర కృషి

మొదటిపేజి తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 ఏళ్ల క్రితం దేశవ్యాప్తంగా అనేక ఎడిషన్లను ఏర్పాటు చేసి రాజకీయాలకతీతంగా సామాజిక స్పృహ కలిగే వార్తలను ప్రచురిస్తూ సంచలనంగా మారిందన్నారు. దేశ,రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీలు రాజ్యాధికారం చేపట్టాలని ఆ వర్గాల ప్రజలను చైతన్య పరుస్తున్నారని అన్నారు. ఆర్థికంగా వెనకబడిన వర్గాలు రాజ్యాధికారం చేపడితే అభివృద్ధి సాధ్యమవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర విద్యాసంస్థల డైరెక్టర్లు అడ్డాల శ్రీహరి, పులపర్తి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, జనసేన నాయకులు సోడ దాసి శ్రీధర్, వాతాడి కనకరాజు, పోలిశెట్టి గణేశ్వరరావు, వట్టిప్రోలు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుని కర్తవ్యం




**ఏలూరు,మేజర్ న్యూస్:** ఓటు హక్కు వినియోగించుకోవడం అనేది ప్రతి పౌరుని ప్రాథమిక కర్తవ్యం ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ పి.మెర్సీ అన్నారు. స్థానిక సెయింట్ థెరిసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో నిర్వహించిన ఓటర్ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఆమె మాట్లాడుతూ దేశ భవిష్యత్తును రూపొందించడంలో అవగాహన కలిగిన ఓటర్ల కీలకపాత్రను నొక్కి వక్కాణించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన థెరిసా ఎలక్ట్రోరల్ క్లబ్ సభ్యులను ఆమె అభినందించారు. థెరిసా ఎలక్టోరల్ క్లబ్ ప్రారంభించిన 2011 సంవత్సరం నుంచి, ఓటర్ల నమోదు, ఓటరు బాధ్యత లాంటి ఎన్నో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతుందన్నారు. సోషల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ పి రత్న మేరీ విద్యార్థినులు,అధ్యాపకుల చేత జాతీయ ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు నిర్వహించిన వివిధ కార్యక్రమాల ద్వారా ఓటింగ్ ప్రక్రియ, సముచిత నిర్ణయాలను తీసుకోవడంపై, పౌర విధులు మరి ఓటు శక్తిపై లోతైన అవగాహన కలిగించే కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఓటరు అవగాహన విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు రూపొందించిన పోస్టర్లు చాక్లను ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ ఆధ్వర్యంలో ఆర్ చిట్టెమ్మ,పి అనూష ,పి భాగ్యలక్ష్మి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఓటు హక్కు వినియోగం ప్రజాస్వామ్యానికి పునాది





ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం మధ్యాహ్నం కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు అధ్యక్షత వహించి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ '18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్లుగా నమోదు చేసుకుని,ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి పునాది' అన్నారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు టి వెంకట దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 'ప్రజాస్వామ్య పరిరక్షణకు రాజ్యాంగం ప్రసాదించిన అద్భుత ఆయుధం ఓటు' అన్నారు. అనంతరం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎమ్ రాంబాబు, ఐక్యుఎసి కోఆర్డినేటర్ ఎం కృష్ణ చైతన్య ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు డాక్టర్ పిఆర్ కావ్యశ్రీ, ఎస్ సుస్యలత,డి సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందిన వారికి ఉదయం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి బహుమతులు అందజేయడం జరిగింది.

విజేతల వివరాలు వక్తృత్వ పోటీలో ఐ కిరణ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంగారెడ్డిగూడెం, పి కమలిని,ప్రభుత్వ డిగ్రీ కళాశాల కైకలూరు,బి సుమంత్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల నారాయణపురం వరసగా ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. వ్యాసరచన పోటీలో ఎస్ కె అబ్దుల్ మతీన్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలూరు,జి అనూష, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నారాయణపురం,కే భాను శ్రీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంగారెడ్డిగూడెం వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుపొందారు.విజేతలను ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు అభినందించారు.

## కృత్యాధార భోధన బహుళ ప్రయోజనకరం



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** ఒకటి , రెండవ తరగతి విద్యార్థులకు కృత్యాధార భోధన వలన వారిలో అవగాహనా శక్తి పెరిగడంతో పాటు విద్యార్థులు పాఠశాలకు ఆకర్షితులవుతారని ఏలూరు జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రెడ్డి రామరావు సూచించారు. మండలంలోని తోటపల్లి గ్రామంలోగాల హీల్ పారడైజ్ ఆవరణలో గత ఆరు రోజులుగా సెకండరీ ఉపాధ్యాయులకు జరుగుచున్న ఫౌండేషన్ లీటరసీ,న్యూమరసీ ఎనిమిదివ శిక్షణా కార్యక్రమ ముగింపు సమావేశంలో శనివారం అయన తెలిపారు. జిల్లా ఆల్టర్ నేటివ్ స్కూల్ కోఆర్డినేటర్ డా.జి.రాధాకృష్ణ మాట్లాడుతూ సాంప్రదాయ భోధనా పద్ధతులు కాకుండా,ప్రస్తుత తరము వారికి తగినట్లుగా నూతన భోధనా పద్ధతుల ద్వారా విద్యనందించాలన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులందరి తరపున లక్షా అరవై ఆరువేల మూడువందల రూపాయల విరాళమును హీల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్య ప్రసాద్ కు అందచేశారు. ఈ కార్యక్రమంలో హీల్ సి.ఈ.ఓ.కూరపాటి అజయ్ కుమార్,పలువురుకీ రిసోర్సు పర్సన్స్, మండల విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్ ఒలంపియాడ్ పరీక్షలలో నగదు బహుమతులు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులు



**తణుకు, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఒలింపియాడ్ పరీక్షలలో తణుకు శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు 9వేల రూపాయల నగదు బహుమతులను గెలుచుకున్నారు. రెండు దశలలో నిర్వహించే ఈ పోటీ పరీక్షలలో తాడేపల్లిగూడెం లో రెండవ దశలో జరిగిన పోటీ పరీక్షలలో ఐదుగురు విద్యార్థులు లిఖిల్, కార్తిషా,అభినవ్, హర్ష, బాల అరుణ్ సోమేశ్ లు నగదు బహుమతులు గెలుచుకున్నారు. వీరందరికీ ఏజి ఎం పార్థసారథి, జోన్ కోఆర్డినేటర్ రామారావు అభినందనలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆకుల సురేఖ విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. పోటీ పరీక్షలకు అనుకూలంగా విద్యా విధానం కరికులం ఉంటుందని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సురేఖ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ శ్రీనివాసరావు, ఏవో రామాంజనేయులు, గణితం సామాన్య శాస్త్ర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గడప గడపకు రాజ్యాంగాన్ని అందించాలి




**మండవల్లి,మేజర్ న్యూస్:** భారతపౌరుల ఒప్పందమైన రాజ్యాంగంను ప్రభుత్వాలు ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రా ష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.ఎస్. భాస్కరరావు,జిల్లా కన్వీనర్ టి.అప్పారావు అన్నారు.జనవరి 26 రాజ్యాంగం అమల్లోకి వచ్చిన దినోత్సవాన్ని (గణతంత్ర దినోత్సవం) పురస్కరించుకుని శనివారం మండవల్లి గ్రంధాలయం వద్ద రాజ్యాంగాన్ని గడపగడపకు అందించాలని ఫ్లెక్సీ బ్యానర్ను ప్రదర్శించి నినాదాలు చేశారు. రాజ్యాంగ పీఠిక కరపత్రాలను పాఠకులకు, విద్యార్థులకు అందించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఒప్పందం ప్రకారం మనమంతా జీవిస్తున్నామో,ఇంకా జీవించాల్సి ఉందో ఆ ఒప్పందం గూర్చి ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం దురదృష్ట కరమన్నారు. మన ఒప్పందమైన భారత రాజ్యాంగాన్ని సరిగా అర్థం చేసుకోవడం,అమలు చేసు కోవడం మనందరి హక్కు,విధి,బాధ్యత అన్నారు.మండల స్థాయి గ్రంథాలయాల్లోనూ,ప్రభుత్వ పాఠశాలల్లోనూ, కార్యాలయాల్లోనూ రాజ్యాంగం అందుబాటులో లేకపోవడంతో పౌరులు రాజ్యాంగం గూర్చి తెలుసుకోలేక పోతున్నారన్నారు.ఎన్నో ఉచితాలను, తాయిలాలను అందిస్తున్న ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని మాత్రం ప్రజలకు అందించటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగం అమలులోనికి వచ్చి 75 సంవత్సరాలైనా 95 శాతం మంది పౌరులకు రాజ్యాంగంపై కనీస అవగాహన లేదన్నారు.నిరక్షరాసులకే గాక,అక్షరాసులకూ,విద్యాధికులకూ,పాలనా నిర్వహణ క్షేత్రంలో ఉన్నవారికి, ప్రజా ప్రతినిధులకు,సమాజ పునర్నిర్మాణక్షేత్రంలో పనిచేస్తున్న వారికి కూడా తెలిసి ఉండకపోవడం విషాదాల్లో కెల్లా విషాదం అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు గడపగడపకు రాజ్యాంగాన్ని ఉచితంగా అందించాలని వారు డిమాండ్ చేశారు.

## ఘనంగా 'సంవిధాన్ గౌరవ అభియాన్'



**నూజివీడు,మేజర్‌న్యూస్:** సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం నూజివీడు పట్టణంలో బాపునగర్ శక్తికేంద్రం 144 వ పోలింగ్ బూత్‌లో పట్టణ బిజెపి అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి బిజెపి శ్రేణులు పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. భారత మాత చిత్రపటానికి నమస్సులు తెలిపారు. అనంతరం రాజ్యాంగ పీఠికను జిల్లా నాయకులు మాటూరి ప్రసాద్ చదివి సమావేశంలో పాల్గొన్నవారిచే చెప్పించారు. జిల్లా నాయకులు ఎం.రాజశేఖర్ ,మాటూరి రవికాంత్ రాజ్యాంగ సవరణలు, బి.ఆర్.అంబేద్కర్ విశిష్టతను వివరించారు. వారికి గత కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అవమానాలు, నిరంకుసత్వంగా చేసిన రాజ్యాంగ సవరణాల గురించి విపులంగా వివరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మాగంటి వాసు మాస్టారు,భావరాజు పుల్లారావు, దద్దనాల రవికిశోర్, నాయకులు సి.హెచ్. సంజయ్,దోసపాటి మల్లిఖార్జున జగదీష్ పోలింగ్ బూత్ అధ్యక్షులు, స్థానిక మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు దాటిన యువతీ,యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి





**ఇరగవరం,మేజర్ న్యూస్ :** జాతీయ ఓటర్ దినోత్సవం పూరస్కరించుకుని మండల కేంద్రమైన ఇరగవరంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యమ్. సుందరరాజు సిబ్బందితో ఓటర్ దినోత్సవపై ప్రజలలో చైతన్యం తెచ్చేవిధంగా ప్లా కార్డులతో ర్యాలీ నిర్వహించారు. కొంతమంది సీనియర్ సిటిజన్లను సత్కరించారు.18 సంవత్సరములు దాటిన యువతి, యువకులు ఓటర్ నమోదు చేసుకోవాలని కోరారు. ప్రతిఒక్కరు ఎన్నికలసమయంలో ఓటుహక్కు విశిష్టను గుర్తించాలని చెప్పారు. దేశ భవిష్యత్తును ఉన్నతస్థానంలో ఉంచడానికి ఓటుహక్కు సరియైన మార్గమన్నారు.ఓటుహక్కు విలువను గుర్తించి భావితరాలకు అందించాలిన్నారు. కార్యక్రమంలో మండల రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ వి. పోతురాజు,వి. ఆర్. ఓ.లు, పంచాయతీ కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన

**– తాసిల్దార్ ఉదయ్ కుమార్, ఎంపీడీవో వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ర్యాలీ**





**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని తాసిల్దార్ ఉదయ్ కుమార్, ఎంపీడీవో వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుంచి జగదంబ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. అలాగే తాసిల్దార్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించి ముగ్గుల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనులకు నాణ్యమైన విద్య, వైద్యం అందించాలి

- కూల్చిన చోటే సిపిఐ ఆఫీసు నిర్మాణం చేపట్టాలి
- జాతీయ కార్యదర్శి కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ డిమాండ్



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్** : గిరిజనులకు నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని గిరిజనులు సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పేదలకు ఇళ్ల స్థలాలు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ డివిజన్ కార్యదర్శి కారం దారయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ కార్యదర్శి అక్కినేని వనజ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఆమె కోరారు. మారుమూల గిరిజన ప్రాంతాలకు వెళ్లడానికి సరైన రోడ్డు సౌకర్యం లేదని గిరిజనులు రాకపోకలు సాగించాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె అన్నారు. సిపిఐ పార్టీ నిర్మించిన కార్యాలయాన్ని కొంతమంది నాయకులు కూల్చి వేశారని పార్టీ కార్యాలయాన్ని అక్కడే నిర్మించాలని ఆమె డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి పోడు భూముల్లో వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, విద్యా వసతులు మెరుగుపరచాలని కోరారు. అనంతరం స్థానిక తహసిల్దార్ చలపతిరావుకి వివిధ సమస్యల పరిష్కారంపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల కార్యదర్శి చోడెందుర్గ,బేతికిషోర్, బండి వెంకటేశ్వరరావు,ఉయికే చంద్రం, జంగారెడ్డిగూడెం,ద్వారక తిరుమల మండల కార్యదర్శులు జెవి రమణ రాజు, గోలిమే బాల యేసు, క్రాంతి కుమార్, మడకం దుర్గారావు, నాగరత్నం, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లును పరిశీలించిన జేసి



**తణుకు,మేజర్ న్యూస్:** ఫిబ్రవరి ఒకటో తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తణుకు పర్యటనకు రానున్న సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తణుకు ఎస్ఎన్వీఎం పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని హెలి ఫ్యాడ్ ప్రాంగణాన్ని, ప్రత్యామ్నాయంగా తేతలి హైవే పక్కన మరో హెలి ప్యాడ్ ప్రాంగణాన్ని, తేతలి పిఎంఏవై – ఎన్టీఆర్ నగర్ లే ఔట్ ను రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పి.రాజబాబుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పర్యటనకు చేయవలసిన ఏర్పాట్లుపై సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా చేయవలసిన పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఆయా శాఖ అధికారులు ఆదేశించారు. ఈ పర్యటనలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్ టి.పద్మనాభం, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, ఆర్డీవో ఖతీబ్ కౌశల్ బానో, గృహ నిర్మాణ శాఖ జిల్లా గృహ నిర్మాణ శాఖాధికారి వై.హరిహర నాథ్,డిఇలు పిచ్చయ్య, బి.వి రమణ, ఎం.శ్రీనివాసరావు, తహసిల్దార్ దండు అశోక్ వర్మ, ఎంపీడీవో జయసాగర్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై పెన్నాడలో అవగాహన ర్యాలీ



**పాలకోడెరు,మేజర్ న్యూస్,** భీమవరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ పెన్నాడ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పర్తి సురేష్ మాట్లాడుతూ 2011 నుంచి ప్రతి సంవత్సరం జనవరి 25 న ఓటర్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఓటు అనేది రాజ్యాంగం పౌరులకు కల్పించిన గొప్ప అవకాశం అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పెన్నాడ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థుల చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ కురెళ్ల భాస్కరరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఏ బి ఎస్ ఆర్ మనోహర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువును పరిశీలించిన ప్రపంచ బ్యాంక్ బృందం





## – రూ.1కోటి 25 లక్షలతో చెరువు అభివృద్ధి

**జీలుగుమిల్లి,మేజర్న్యూస్** : చెరువును అభివృద్ధి చేయడంతో దాని ఆయకట్టులో ఉన్న రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రపంచ బ్యాంక్ బృందం సభ్యులు నోరా కౌవ్ఇస్, చీకుఆమోదుటేడైన్ దయ పేర్కొన్నారు. శనివారం జీలుగుమిల్లిలోనే ఊర చెరువు ను రైతులు పండిస్తున్న పంటలను విద్యుత్ బోర్డులోనే నీటి నిల్వల శాతాన్ని బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రపంచ బ్యాంకు బృందం సభ్యులు మాట్లాడుతూ జీలుగుమిల్లి ఊర చెరువును అభివృద్ధి చేసేందుకు ఏపీ ఐఐ ఏటిపి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ బ్యాంకు నిధుల రూ. కోటి 25లక్షలతో 2019లో చెరువును అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. నాటి నుంచి నేటి వరకు అభివృద్ధి పనుల వలన ఉపయోగాలు ఎలా ఉన్నాయి పరిశీలించి ఆయకట్టు రైతులకు ఉపయోగాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రైతుల నుంచి వివరాలు తెలుసుకొని నమోదు చేసుకున్నారు. నాబార్డ్ నిధులతో గిరిజనులకు జీడిగింజలు పరిశ్రమను అందించామని దాని ద్వారా గిరిజన మహిళలకు ఉపాధి అవకాశాలతో పాటు ఆదాయం వస్తున్నట్లు పేర్కొన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులలో పండించిన కూరగాయల స్టాల్స్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐఐ ఏటిపి బృందం సభ్యులు సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ ఎం రేవతి, గ్రౌండ్ వాటర్ జెడి. కె ఎస్ శాస్త్రి, హార్టికల్చర్ డిడి టీవీ సుబ్బారావు, అగ్రికల్చర్ ఏడి ఎస్కె సిరాజుద్దీన్, సిబి ఎక్స్పర్ట్ సిహెచ్ కిరణ్, అగ్రి బిజినెస్ ఎక్స్పర్ట్ మస్తాన్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అజీలతబుసం, సేవా సంస్థ టీం సభ్యులు రాజారావు, సత్యనారాయణ, రైతులు బుద్దుల లక్ష్మణరావు, చిర్రి శ్రీనివాస్, చిర్రి సుగుణ, సర్పంచ్ చిర్రి జగదాంబ, మాజీ ఉప సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, ఉలవల వెంకటేశ్వరరావు, ప్రకృతి సేద్యం అధికారులు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రికెట్ స్టేడియం,వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి కృషి

– ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్** : తాడేపల్లి గూడెం లో స్థానిక శశి కాలేజ్ రోడ్డు గల ఎయిర్ స్ట్రిప్ వాకింగ్ గ్రౌండ్ ను త్వరలో క్రికెట్ స్టేడియం ని నిర్మించాలన్న వాంఛ నాకు ముందునుంచి ఉందని, ఎలక్షన్ సమ యంలో ఎయిర్ స్ట్రిప్ వాకర్ అసోసియేషన్కి మాట ఇచ్చినట్టు శనివారం క్రికెట్ స్టేడియం,వాకింగ్ ట్రాక్ పనులు చేపడుతున్నట్టు తెలియజేశారు. దాదాపు 2 లక్షలకు పైగా జనాభా కలిగిన తాడేపల్లిగూడెంనియోజకవర్గం లో ప్రజారోగ్యాన్ని, యువతకు క్రీడల్లో నైపుణ్యం సంతరించు కొనే విధంగా వాకింగ్ ట్రాక్ తో పాటు అత్యంత ఆదరణ కలిగిన క్రికెట్ స్టేడియం అతి త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఇప్పటికే జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రాంగణం దాతల సహకారంతో సుమారు 50లక్షల నిధులతో వాకింగ్ ట్రాక్తో పాటు పలుక్రీడలకుఅనుగుణంగా వేగంగా నిర్మాణమవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కౌసర్ భనో,ఎమ్మార్వో ఎం. సునీల్ కుమార్,మున్సిపల్ కమిషనర్ బి.ఏసుబాబు, వర్తనపల్లి కాశీ, అడబాల నారాయణమూర్తి, కాళ్ళ గోపికృష్ణ, పైబోయిన వెంకటరామయ్య, తిరుమల సూరిబాబు,అనిల్, గుండుమోగుల సురేష్, మట్టా రామకృష్ణ, మద్దాల మణికుమార్, అడబాల మురళి, చాపల రమేష్, నల్లగంచు రాంబాబు, బైనపాలేపు ముఖేశ్, మరపాక చిట్టి,సూరపు శ్రీను,దారపురెడ్డి శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ నమోదు కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్



**నరసాపురం,మేజర్ న్యూస్:** మున్సిపల్ కమీషనర్ యం అంజయ్య ఆధార్ కార్డును నమోదు సెంటర్ వనువులమ్మ గుడి వద్ద అంగన్ వాడీ సెంటర్ ను వర్యవేక్షించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21 నుండి 24 వరకు 27నుండి 30 తేది వరకు ఉదయం గం.10ల నుండి సాయత్రం గం.5 ల వరకు ఆధార్ కార్డును నమోదు నిర్వహించబడును అన్నారు. నరసాపురం పట్టణ ప్రజలు తమ ఆధార్ కార్డుల యందు తప్పులను సరి చేసుకొనట,బాల ఆధార్ పొందుట క్రొత్తగా ఆధార్ కార్డు నమోదు చేయించుకొనవలసినదిగా విజ్ఞప్తి చేసారు. పట్టణ పరిధిలో గల అన్ని కాలేజీలు, పాఠశాలలు అంగన్ వాడీ సెంటర్ల నందు పని చేయుచున్న ఉపాధ్యాయులు తమ విద్యా సంస్థల యందు చదువు కొనుచున్న విద్యార్థులందరిచే ఆధార్ కార్డును నమోదు చేయించుకొనుటకు తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ కోరారు.

# ప్రముఖ వైద్యులు బల్ల మురళి తండ్రి వెంకటరమణ మృతి





నర్సాపురం,మేజర్ న్యూస్: గుండె ఊపిరితిత్తుల ప్రముఖ వైద్యులు తులసి హాస్పటల్ డాక్టర్, ఐఎంఏ అధ్యక్షులు బల్ల మురళి తండ్రి వెంకటరమణ(70) శనివారం ఉదయం మృతి చెందారు. స్థానిక తులసి హాస్పిటల్ లో ఆయన మృతి చెందారు. మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు. కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, సీనియర్ వైద్యులు డాక్టర్ చనమిల్లి సత్యనారాయణ రావు,ఎల్ నరసింహారావు,ఇతర వైద్యులతో పాటు,కౌన్సిలర్ కోటిపల్లి సురేష్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, పలువురు పట్టణ ప్రముఖులు అంత్యక్రియలలో పాల్గొన్నారు.

# బాలికలను రక్షిద్దాం - బాలికలను చదివిద్దాం

**- ఎమ్మెల్యే నాయకర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** బేటిబచావో- బేటి పడావో 10వ వార్షికోత్సవం సందర్భంగా,జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని నరసాపురంలో ప్రభుత్వ విప్,శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమం మిషన్ హై స్కూల్ వద్ద నుండి అంబేద్కర్ సెంటర్ వరకు 2కే రన్ ర్యాలీ కొనసాగింది. ముఖ్య అతిథులుగా అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (మైనార్టీ అఫైర్స్) సభ్యులు ఎమ్.ఎ.షరీఫ్, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు,జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ (చిన్నా),డి.ఎస్.పి.శ్రీ వేద,బిజెపి కన్వీనర్ మేకల సతీష్ ఆర్డిఓ దాసి రాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ బాలికలను రక్షిద్దాం, బాలికలను చదివిద్దామని , ఆడపిల్లలు బాగా చదువుకోవాలని, మంచి ఆహారాన్ని తిని ఆరోగ్యంగా, బలంగా ఆత్మస్థైర్యంతో ఉండాలన్నారు.బాలురకంటే బాలికలే నేటి సమాజంలో ముందున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ,కొల్లాటిగోపికృష్ణ,గంటకృష్ణ,వాతాడిఉమా మహేశ్వర రావు, గుబ్బల మార్రాజు,గుబ్బల నాగరాజు, సిరిగినీడి రాజ్యలక్ష్మి, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, తిరుమని సీతామాలక్ష్మి ,బొమ్మిడి సూర్యకుమారి , కొప్పాడ కృష్ణవేణి ,తోటఅరుణ, సంధ్య, గవర్నమెంట్ హాస్పటల్ సూపర్డెంట్,డాక్టర్ సిబ్బంది, ఐసిడిఎస్ పిడి,పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖ,సచివాలయం అధికారులు నియోజకవర్గ జనసేన, టిడిపి,బిజెపి నాయకులు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలి

**- 18 సం.లు నిండిన యువతి,యువకులు ఓటరుగా నమోదు కావాలి**




**భీమవరం,మేజర్‌న్యూస్:** సోమవారం జిల్లా కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరం నందు 15వ నేషనల్ వాటర్స్ డే ను పండుగ వాతావరణంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రెవిన్యూ అధికారి మొగలి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజాస్వామ్య ంలో ఎన్నికలపై యువతకు ఆసక్తిని పెంచేల 18 ఏళ్లు నిండిన వారు అందరూ ఓటు వేసేలా ప్రోత్సహించేందుకు జనవరి 25 వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని డిఆర్ఓ అన్నారు. ఎటువంటి ప్రలోభాలకు ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కు పై అవగాహన కలిగేలా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కార్యక్రమాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించి అవగాహన కల్పించారు. చివరిగా ఎక్కువసార్లు ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ సిటిజెన్లను జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా డిఆర్ఓ, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, డ్వామా పిడి, రెవెన్యూ సిబ్బంది, దృశ్యాలువలు, పూలదండలుతో సత్కరించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఓటు హక్కు వినియోగంపై నిర్వహించిన వ్యాచరచన, వకృత్వం పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కెఆర్ఆర్సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డా.కె సిహెచ్ అప్పారావు, డీఈవో ఇ.నారాయణ,కలెక్టరేట్ ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ మ(్రాపు సన్యాసిరావు,వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, సీనియర్ సిటిజన్స్,విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పశు రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు : జిల్లా కలెక్టర్



**ఆచంట,మేజర్‌న్యూస్:** ఆచంటలో ఏర్పాటుచేసిన ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరమును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం తొలుత గోమాతకు శాస్త్రోక్తంగా పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం పశువుల పరీక్షల నిర్ధారణలో వినియోగించే లేబరేటరీ పరికరాలను పరిశీలించారు. అందాల దూడల ఎంపికలో పాల్గొని, పుంగనూరు జాతి మినియేచర్ ఆవు దూడను స్వయంగా ఎత్తుకుని ముద్దు చేశారు. సూడి ఆవుకు చేసిన సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశు రైతులను ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని,రైతులకు మేలు చేసేందుకే ప్రభుత్వం ఉచితంగా పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసిపశువులకు తగిన పరీక్షలు నిర్వహించి మందులను కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ నెల 20 నుండి 31 వరకు 183 పశు వైద్య క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. నేను కూడా చిన్న తనం నుండి పాడి పంటల మధ్య ఎరిగానని ఆనాటి మధుర జ్ఞాపకాలు ఎంతో ఆనందాన్ని ఇస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆచంట పశు వైద్యులు డాక్టర్ ఫణి కుమార్ సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.మురళీకృష్ణ మాట్లాడుతూ పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని,పశువుల అనారోగ్యంకు నివారణ ముఖ్యమన్నారు.ఆచంట పశువైద్యులు డాక్టర్ ఫణి కుమార్, డాక్టర్ తరంగణి దంపతుల సేవలను మెచ్చి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శాలువకప్పి సన్మానించారు. పశుగణాభివృద్ధి సంస్థ అందజేసిన బహుమతులను దూడల అందాల పోటీల్లో గెలుపొందిన దూడ యజమానులకు దాణ గిన్నె, గోమార్ల ముందు, మినరల్స్ కిట్ లను అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క దూడ యజమానికి లీటర్నర పాల క్యాన్‌లను బహుమతిగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట సరోజిని, జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్, ఎంపీటీసీ పృద్వి కుమార్, ఎంపీపీ డి.సూర్యకుమారి, వైస్ ఎంపీపీలు వై.నాగరాజు, టి శ్రీను, నీటి సంఘం కమిటీ చైర్మన్ ప్రసాద్, అన్నదాత గోశాల నిర్వాహకులు చిలుకూరు సత్యవతి, ఆదర్శ రైతు చిలుకూరు వెంకటేశ్వరరావు, తహసిల్దార్ గొట్టిముక్కల కనకరాజు, ఎంపీడీవో ఎన్ బాబ్జి, పశువైద్య శాఖ డిడిలు సుధాకర్, జవ్వార్ హుస్సేన్, ఏడి జయకర్ జాన్సన్, డాక్టర్ ఫణికుమార్, డాక్టర్, డాక్టర్ తరంగిణి, స్థానిక నాయకులు జవ్వాది బాలాజీ, ముచ్చర్ల నాగవెంకట సుబ్బారావు, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు విధిగా ఓటు నమోదు చేసుకోవాలి : విప్ బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం తహసిల్దార్ కార్యాలయం లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రెవెన్యూ డివిజన్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్, తాడేపల్లిగూడెం తహసిల్దార్ వార్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్,తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఓటు విలువ తెలుసుకొని ప్రతి ఒక్కరు విధిగా ఓటును నమోదు చేసుకొని ఎన్నికల సమయంలో వినియోగించుకోవాలని బొలిశెట్టి శ్రీనివాస్ యువతకు సూచించారు. ఈ సందర్భంగా పలువురిని సన్మానించారు. వీరి తోపాటు జనసేన పార్టీ తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి,పెంటపాడు మండల అధ్యక్షులు పుల్ల బాబి, తాడేపల్లిగూడెం రూరల్ మండల అధ్యక్షులు అడప ప్రసాద్, అడబాల నారాయణమూర్తిలతో పాటు కూటమి నాయకులు ఈతకోట తాతాజీ, నరిసే సోమేశ్, తెలుగుదేశం పార్టీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, తాడేపల్లిగూడెం టిడిపి రూరల్ మండల అధ్యక్షులు పరిమి రవికుమార్, పైబోయిన వెంకటరామయ్య, గుండుమోగుల సురేష్, మద్దాల మణికుమార్, చేపలరమేష్,అడ్డగర్లసూరి,సందాకరమణ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య బలోపేతం ఓటుతోనే సాధ్యం



ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలోని విద్యార్థినిలకు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటు ఆవశ్యకత,ఓటు హక్కు వినియోగించుకోవడానికి గల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది. భారత ప్రభుత్వం ఆర్టికల్ 324 భారత రాజ్యాంగంలో పొందు పరిచినట్లు ద్వారకాతిరుమల సచివాలయం 2 మహిళా పోలీసు లక్ష్మీ సుజన వివరించారు. ఓటు వేసేవారు మతం జాతి వర్గం భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేయాలని తెలిపారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయుడు తప్పనిసరిగా ఓ టు నమోదు చేసుకోవాలని చెప్పడం జరిగింది. ప్రతి గ్రామ సచివాలయంలో బూత్ లెవెల్ ఆఫీసర్లు అందుబాటులో ఉంటారు. కొత్త ఓటు నమోదుకు ఆధార్ కార్డు ,10వ తరగతి మార్కుల మెమో కానీ లేదా తత్ సమానమైన ఆధారం కానీ ఇచ్చి నమోదు చేసుకోవాలని ప్రజాస్వామ్య బలోపేతం ఓటుతోనే సాధ్యం అని చెప్పడం జరిగింది. విద్యార్థినిలతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ద్వారకా తిరుమలలోని బూత్ లెవెల్ ఆఫీసర్లు పురుషోత్తం,జ్యోతి, భవాని,గురుకుల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బెజవాడ రాణి,వైస్ ప్రిన్సిపాల్ విజయభారతి, లావణ్య, గోదాదేవి, విశాలాక్షి,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి



**ఇరగవరం మేజర్ న్యూస్ :** 2025-2026 సంవత్సరానికి మండల పరిషత్ అభివృద్ధి, గ్రామాలలో మౌళిక సదుపాయాలు కల్పన తదితర అంశాలపై సర్వ సభ్య సమావేశం జరిగినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ చెప్పారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొప్పిశెట్టి అలివేలు మంగతాయారు మాట్లాడుతూ అన్ని విభాగల అధికారులు అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని కోరారు. కార్యక్రమంలో రేలంగి మండల ప్రదేశిక నియోజక సభ్యులు మెట్ల కిరణ్మయి మాట్లాడుతూ ప్రస్తుతకాలంలో అధికారులు ప్రోటోకాల్ పాటించడంలేదని దీనివలన పలువురు నాయకులు, అధికారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఎమ్.పి.టీ. సిలు, సర్పంచులు,కో -అప్సన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా 2వ రోజు పిల్లల సంబరాలు





- మహోత్సవంలా బాలోత్సవం

**ఏలూరు,మేజర్ న్యూస్:** హేలాపురి బాలోత్సవం 5వ పిల్లల సంబరాలు రెండవ రోజు శనివారం వట్లూరులోని సిద్ధార్థ క్వెస్ట్ స్కూల్ నందు కోలాహలంగా సాగాయి. ఒక పక్క వివిధ అంశాలలో తమ ప్రతిభను ప్రదర్శించడానికి వచ్చిన విద్యార్థులు, మరోపక్క వారి తల్లిదండ్రులు, బంధువులు, ఉపాధ్యాయులతో సిద్ధార్థ పాఠశాల ప్రాంగణం తిరునాళ్లను తలపించింది. రెండవ రోజు అకాడమిక్ అంశాలలో మెమరీ టెస్ట్, కథ చెప్పడం, మైక్రో ఆర్ట్స్, పేపర్ క్రాఫ్ట్, క్విజ్, ఇంగ్లీష్ రైమ్స్, పద్యాలు, మట్టితో బొమ్మలు వంటి అంశాలలో విద్యార్థులు అద్భుతంగా పోటీపడి తమ ప్రతిభను కనబరిచారు. చిట్టి చేతులతో చిన్నారులు మట్టి బొమ్మలు చేయడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఇక కల్చరల్ అంశాలలో సందేశాత్మక గీతాల బృంద నృత్యం, హరిశ్చంద్ర, గబ్బిలం పద్యాలాపన, సోలో క్లాసికల్ డాన్స్, సందేశాత్మక గీతాలాపన, లఘు నాటిక, బుర్రకథ హరికథ జముకుల కథ, కోలాటం బృందం వంటి అంశాలలో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. అలాగే ఏకపాత్రాభినయం పోటీలో దుర్యోధనుడు, ఝాన్సీ లక్ష్మీబాయి, సావిత్రిబాయి పూలే, రాణి రుద్రమదేవి, సోది అమ్మాయి, అల్లూరి సీతారామరాజు, పిట్టలదొర, హరిదాసు, కోయదొర, వంటి వేషాలతో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఇక బృంద నృత్యాలలో విద్యార్థులు కనబరిచిన ప్రతిభ ఎంత చెప్పినా తక్కువే అని చెప్పాలి. ముఖ్య అతిథులుగా డిఆర్ డిఏ పిడి ఆర్.విజయరాజు, డిపిఓ కొడాలి అనురాధ, సెట్ వెల్ సీఈఓ ప్రభాకర్, అమరావతి బాలోత్సవం అధ్యక్షులు టి. కొండలరావు, రాష్ట్ర బాలో ఉత్సవాల సమన్వయకర్త పిన్నమనేని మురళీకృష్ణ పాల్గొని సభలో ప్రసంగించారు. 26వ తారీకు ఆదివారం సర్ సి ఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో బహుమతి ప్రధానోత్సవం జరగనుంది. మొత్తం మీద ఏలూరు అర్బన్, రూరల్, దెందులూరు, పెదపాడు, పెదవేగి, భీమడోలు, ముసునూరు మండలాలతో పాటు సమీప మండలాల్లోని 165 పాఠశాలల నుంచి సుమారు తొమ్మిది వేల మంది వరకు విద్యార్థులు 69 అంశాలలో పోటీపడి తమ ప్రతిభను కనబరిచారు. బాలోత్సవం ఆహ్వాన సంఘం చైర్ పర్సన్ అడుసుమిల్లి నిర్మల,వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారావు, ఎమ్.ఎస్.ఎం.ఎస్ కుమార్,అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు, నిర్వాహక కమిటీ కార్యదర్శి గుడిపాటి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి దేవరకొండ వెంకటేశ్వర్లు, గౌరవ కార్యదర్శులు మారుబోయిన కోటేశ్వరరావు, జె.సత్యనారాయణ రాజు,కూచిపూడి సత్యనారాయణ మునగాల మురళీకృష్ణ లతోపాటు ఆహ్వాన కార్యనిర్వాహక కమిటీ సభ్యులు ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ ప్రతీ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ ఎలాంటి లోటు లేకుండా రెండవ రోజు పోటీలను సమర్థవంతంగా నిర్వహించారు. కల్చరల్ ,అకడమిక్ సమన్వయకర్తలుగా పి.మంగరాజు, డి.హేమసుందరరావు,ఎస్.కస్తూరిరావు, ముస్తఫాఅలీ వ్యవహరించారు.

# భైరవపట్నంలో అగ్ని ప్రమాదం - ఆరుగురికి తీవ్ర గాయాలు



మండవల్లి,మేజర్‌న్యూస్: ఏలూరు జిల్లా మండవల్లి మండలం భైరవపట్నం దగ్గర ప్రత్తిపాడు స్టేజీ వద్ద నివాసముంటున్న పిట్టలు కొట్టె వారి గుడిసెలకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకున్నాయి. సుమారు 30 చిన్నపాటి గుడిసెలు శుక్రవారం రాత్రి 10 గంటలకు దగ్ధమయ్యాయి. దీంతో చేపల చెరువుపై పిట్టలు వాలకుండా కాపలాకు పొరుగు ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 25 కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. వివరాల్లోకి వెళ్ళగా గుడిసెలలో దోమల నివారణకు వెలిగించిన దోమల స్టిక్ నిప్పు ప్రమాదానికి కారణమైందని భావిస్తున్నారు. స్థానిక రాజకీయ నాయకుడైన చాపరాల దుర్గ ప్రసాద్ ఘటనకు సంబంధించిన విషయాన్ని పోలీసులకు తెలియపరిచారు. విషయం తెలుసుకున్న వెంటనే కైకలూరు సిఐ రవికుమార్, మండవల్లి ఎస్ఐ సిఎచ్ రామచంద్రరావు,ఫైర్ సిబ్బంది హుటా హుటిన ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోనికి తీసుకువచ్చి క్షతగాత్రులను రక్షించారు. సుమారు పది మందిని గాయాలతో కైకలూరు ఆసుపత్రికి తరలించారు. వారిలోఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అందులో ఒక చిన్న పిల్లవాడు కూడా ఉన్నట్లు వైద్యులు ధృవీకరించారు. ఐతే మెరుగైన వైద్యం కోసము గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస రావు, టిడిపినాయకులు,కూటమి నాయకులు బాధితులను పరామర్శించి, ఆర్థికంగా ఆదుకుంటాం అన్నారు.

# మానవ అక్రమరవాణా అరికట్టడానికి సమిష్టి కృషి





ఏలూరు,మేజర్ న్యూస్: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే రత్న ప్రసాద్ శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనము నందు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా "యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్" అధికారులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే రత్న ప్రసాద్ మాట్లాడుతూ మానవ అక్రమరవాణా అరికట్టడానికి ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని,ప్రతి అధికారి బాధ్యతాయుతముగా సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. అలాగే గుర్తించిన బాధితులను చిల్డ్రన్ హోమ్స్ లలో కానీ పునరావాస కేంద్రాల్లో వసతి కల్పించి వారికి ఆహారము వైద్యము, విద్య లేక ఉపాధి కల్పన సౌకర్యాలు కల్పిస్తారని తెలియజేశారు అలాగే వారికి అవసరమైన న్యాయ సహాయాన్ని న్యాయ సేవాధికార సంస్థలు ఉచితంగా అందిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, ప్రాజెక్ట్ డైరెక్టర్, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ శారద, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సూర్య చక్రవేణి, డి.సి.ఆర్.బి., ఎస్.ఐ.రాజారెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.ఎన్.వి. మునేశ్వర రావు, సిడబ్ల్యుసి ఇన్చార్జి చైర్మన్ పి.వెంకటేశ్వరరావు,ప్యానల్ అడ్వకేట్ కూనా కృష్ణారావు,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపానికి రూ.2 లక్షల విరాళం ఇచ్చిన రఘురాం



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని వైస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డీ రఘురాం నాయుడు శనివారం ఉదయం సందర్శించారు. వడ్డి రఘురామ్ ను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. ఆలయానికి నిర్మాణానికి కావలసిన ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ పనుల నిమిత్తం 2 లక్షల రూపాయలు విరాళంగా ప్రకటించారు. తక్షణం లక్ష రూపాయల నగదు ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు గారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గొర్రెల శ్రీను, వైఎస్ఆర్సీపీ నాయకులు మాకరాజు సతీష్, ట్రస్ట్ కమిటీ చైర్మన్ దాసరి మల్లికార్జున రావు, ఆలయ కమిటీ ప్రెసిడెంట్ ఆత్కూరు వీర వెంకట పవన్ కుమార్, మెంబర్స్ బాలగోపాల్ రాజు, తాత నాగేశ్వరావు, యతం వీరన్న, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాందీ షాప్‌లో చోరీ : రూ.1 లక్ష విలువైన మద్యం అపహరణ





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** స్థానిక వెంకటకృష్ణాపురం రోడ్లో శ్రీ శ్రీనివాస బ్రాందీ షాప్‌లో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీ చేసినట్లు భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ యూజే విల్సన్ స్థానిక ఎస్సై సుధీర్ తెలిపారు. షాప్ నిర్వాహకుడు తెలిపిన వివరాలు ప్రకారం షాపు పైభాగమున రేకులు తీసివేసి షాపులో దొరబడి లక్ష రూపాయలు నగదు విలువైన మద్యం బాటిల్స్ దొంగలించినట్లు తెలిపారు. శనివారం ఉదయం యధావిధిగా షాపు ఓపెన్ చేయగా చోరీ జరిగిన ఆనవాళ్లను చూసి స్థానిక పోలీసు స్టేషన్ కు సమాచారం ఇవ్వగా భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ యూజే విల్సన్,ఎస్సై సుధీర్,సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.క్లూస్ టీం వారిచే పర్యవేక్షించి నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

## పాఠశాలకు 40 బెంచీలు బహుకరణ



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఇండియన్ టుబాకో కంపెనీ లిమిటెడ్ వారు 40 బెంచీలను పాఠశాలకు శనివారం అందజేశారు. పాఠశాలలోని కింద కూర్చుంటున్న కొంతమంది విద్యార్థులకు ఇబ్బందులు తప్పుతాయని పాఠశాల ఇన్ ఛార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు పెద్దింటి శ్రీనివాసరావు అన్నారు. బెంచీలు బహుకరించిన ఐటీసీ వారికి ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు కృతజ్ఞ తలు తెలియజేశారు. పాఠశాల సిబ్బంది, ఐటీసీ సిబ్బంది తదితరులు ఉన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగి ంచుకోవాలి.. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటు వేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పెద్దింటి శ్రీనివాస రావు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్లను చైతన్యపరిచేందుకు స్థానిక పాఠశాల నుండి ప్రధాన నెహ్రూ బొమ్మ సెంటర్ వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కును వినియోగించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అసంఘటిత రంగ కార్మికులను 'ఈ-శ్రమ్' పోర్టల్ నందు నమోదు చేయాలి





**– మార్చ్, 31 లోగా 5 లక్షల మందిని నమోదు చేయాలి : జిల్లా కలెక్టర్**

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కార్మికులను ప్రతీ ఒక్కరిని 'ఈ-శ్రమ్' పోర్టల్ నందు మార్చ్, 31వ తేదీ లోగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమేవేశపు హాలులో శనివారం అసంఘటిత కార్మికులను 'ఈ-శ్రమ్' పోర్టల్ నందు నమోదు కార్యక్రమంపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 5 లక్షలకు పైగా అసంఘటిత రంగంలో కార్మికులుగా పనిచేస్తున్నారని, వారికి సామజిక భద్రతతో పాటు వివిధ సంక్షేమ పథకాలను అందించేందుకు వారందరినీ 'ఈ-శ్రమ్' పోర్టల్ నందు నమోదు చేయవలసి ఉందన్నారు. ఈ పథకంలో చేరేందుకు 16 నుండి 59 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలని, ఆదాయపు పన్ను చెల్లించనివారు, ఎంప్లాయిస్ ప్రోవిడెంట్ ఫండ్ ,ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్సు సదుపాయం లేనివారు అర్హులన్నారు. ఈ-శ్రమ్' పోర్టల్ నందు నమోదైన ప్రతీ కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన కింద 2 లక్షల రూపాయల వరకు ప్రమాద భీమా సౌకర్యం ఉచితంగా కల్పించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ,అనుబంధ ఉపాధి పనివారు, చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, నర్సరీలు,ఉద్యానవనాలు పనివారు, పాడిపరిశ్రమ, ఉమ్మడి వ్యవసాయదారులు, చేనేత కార్మికులు, మత్స్యకారులు, భవన నిర్మాణం, అనుబంధ రంగాలలో పనిచేసే తాపీ ,తవ్వకం, రాళ్లు కొట్టేపని, సెంటరింగ్, రాడ్ బెండింగ్, ప్లంబింగ్, సానిటరీ, పెయింటర్, టైల్స్, ఎలక్ట్రీషియన్, వెల్డింగ్, ఇటుక సున్నం బటీలు, రిగ్గర్లు, కాంక్రీట్ మిక్సర్, బావులు తవ్వడం, పూడిక తీత ,తైలారింగ్, అర్థ మొబైల్,రవాణా రంగంలోని డ్రైవర్లు, హెల్పర్లు, చేతివృత్తులు, కులవృత్తుల ఉపాధి హామీ, ఆశా వర్కర్లు, స్వయంసహాయక సంఘాలు, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం పనివారు, తదితర అసంఘటిత రంగంలో పనిచేసే ప్రతీ ఒక్కరూ అర్హులన్నారు. నమోదుకు అవసరమైన సమాచారంతో దగ్గరలో గ్రామ/ వార్డ్ సచివాలయాలు, కామన్ సర్వీస్ సెంటర్లలో ఉచితంగా నమోదు చేసుకోవచ్చుని, లేదా మొబైల్ నుండి %షుషు.వంప్రతీఖు ఎ.స్త్రశీజ.అఅ% వెబ్సైటు లో వివరాలు నమోదు చేసుకోవచ్చున్నారు. సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ పి.శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, డి.ఆర్.డి. ఏ ., పీడీ ఆర్. విజయరాజు,అధికారులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి : ఆర్డీఓ దాసిరాజు



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని దానిని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో దాసిరాజు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని సీతారాంపు రంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ కుమార్ అధ్యక్షత వహించారు.

ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో దాసిరాజు మాట్లాడుతూ భారతదేశంలో ఓటు హక్కు ఎవరికి ఇవ్వాలనే దానిపై సుదీర్ఘమైన చర్చ జరిగిందని, పెట్టుబడిదారులకు ఓటు ఇవ్వాలని, చదువుకున్న వారికి ఇవ్వాలని, రాజకీయ నాయకులకు ఇవ్వాలని ఇలా అనేక రకాలుగా సుదీర్ఘమైన చర్చ జరిగిందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంలో 18 ఏళ్ల నిండిన ప్రతి వారికి ఓటు హక్కు కల్పించాలని, ఈ విషయమై ఎన్నో సమావేశాల్లో తన అభిప్రాయాన్ని మార్చుకోకుండా పేద ధనిక తేడా లేకుండా అందరికీ ఓటు హక్కు కల్పించడంలో కీలక పాత్ర పోషించారు అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ కె.వి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ కుమార్, తాసిల్దార్ రాజరాజేశ్వరి, ఆర్ ఐ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అవస్మారక స్థితిలో ఉన్న మతి స్థిమితం లేని వ్యక్తి బంధువులకు అప్పగింత



**పెదవేగి,మేజర్న్యూస్:** రహదారి పక్కన రెండురోజులుగా అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని గమనించిన స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు అతని ఆచూకీ తెలుసుకుని బంధువులకు అప్పగించారు. వివరాల్లోకి వెళ్తే..పెదవేగి మండలంరాట్నాలకుంట సమీపంలో రహదారి పక్కన ఓ వృద్ధుడు అపస్మారక స్థితిలో రహదారి పక్కన పడి ఉన్నాడు. అతనిని గమనించిన స్థానికులు వెదవేగి పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై పెదవేగి ఎస్ఐ కె.రామకృష్ణ ఆదేశాలతో పెదవేగి హెడ్ కానిస్టేబుల్ రమేష్ శనివారం సాయం త్రం వ్యక్తి పడి ఉన్న ప్రదేశానికి వెళ్ళి అతనికి సపర్యలు చేశారు. అయితే అతనినుంచి సరైన సమాధానం రాకపోవడంతో వృద్ధుని ఫోటోను సామాజిక మాధ్యమాల్లో తెలిసిన వారందరికీ పంపించారు.

చివరకు అతను చింతలపూడి మండలం పోతునూరు గ్రామానికి చెందిన కొమ్ము వెంకటేష్(55)గా గుర్తించారు.దీంతో అతని బందువులను పిలిపించి, అతనికి వారికి అప్పగించారు. కొమ్ము వెంకటేష్కు మతిస్థిమితం లేక పోవడంతో కొద్దిరోజుల కిందట ఏలూరు సర్వజన ఆస్పత్రిలో చేర్పించగా రెండురోపులు కిందట అక్కడనుంచి పరారయ్యాడు. దీనిపై ఏలూరు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేశారు. సకాలంలో స్పందించి, అపస్మారక స్థితిలో ఉన్నవ్యక్తిని వారి సం బందీకులకు అప్పగించడంతో స్థానికులు పోలీసులను అభినందించారు.

## చిత్తశుద్ధితో ఆచరిస్తేనే ప్లాస్టిక్ నిషేధం సాధ్యం



**భీమవరం,మేజర్ న్యూస్:** స్థానిక త్యాగరాజ్ భవన్ లో భీమవరం పురపాలక సంఘం, స్వచ్ఛంద సేవా సంస్థలు వారి ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్స్ యజమానులకు, స్థానిక ప్రజలకు ప్లాస్టిక్ నిషేధంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అవగాహన కల్పించారు. భీమవరం పట్టణమును ప్లాస్టిక్ రహిత పట్టణముగా తీర్చిదిద్దేందుకు మీ అందరి సహాయ సహకారాలు ఎంతో ముఖ్యమన్నారు.. అందరూ కలిసికట్టుగా ఉండి చిత్త శుద్ధితో ఆచరిస్తేనే ప్లాస్టిక్ నిషేధం సాధ్యమవుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన త్రాగునీరు, ఆహారం కలుషితమై అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కోవటం జరుగుతుందన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ వ్యాధి ప్లాస్టిక్ వాడకం వల్లనే వస్తుందని అనేక పరిశోధనలు తేలింది అన్నారు.ఈ అవగాహన సదస్సులో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి, తదితరులు ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చే అనర్ధాలు గురించి వివరించారు. అనంతరం అందరు కలసి ప్లాస్టిక్ నిషేధం పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, కంతేటి వెంకటరాజు,శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ సిహెచ్ రంగసాయి, వివిధ స్వచ్ఛంద సంస్థలు, ఫంక్షన్ హాల్ యజమానులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరులో ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ






**కైకలూరు,మేజర్ న్యూస్,** స్థానిక వై.వి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శనివారం కళాశాలలోని నేషనల్ ఓటర్స్ డే అవగాహన ర్యాలీ నిర్వహించినారు. కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై శ్రీలత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశం అత్యంత పెద్ద ప్రజాస్వామ్య దేశమని, ప్రజలు ఓటు హక్కును వినియోగించడం ద్వారానే ప్రజాస్వామ్యం దిగ్విజయంగా విజయవంతంగా అవుతుందని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కలిగించే స్లొగన్స్ కరపత్రాలను విడుదల చేశారు. క్విజ్ పోటీలు, వ్యాసరచన, పెయింటింగ్ పోటీలలో ప్రధమ,ద్వితీయ, తృతీయ స్థానం సంపాదించినటువంటి విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ను ప్రధానం చేయడం చేశారు. అనంతరం విద్యార్థులు ర్యాలీగా కళాశాల నుండి ప్రారంభమై తాలూకా ఆఫీస్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం హరిప్రసాద్, డాక్టర్ కేదారి, డాక్టర్ బి వేదాంతం, రంగ మణి, నాగ శివ తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహన దారులు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు తప్పనిసరి








**– రహదారి భద్రత సమావేశంలో ఐజి,ఎస్‌పి,ఎంపి,ఎమ్మెల్యేలు**

**కైకలూరు, మేజర్ న్యూస్,** జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ హెల్మెట్లు ఆవశ్యకత పై పోలీసులు బైకు ర్యాలీ సిఎన్ఆర్ గార్డెన్ నుండి ట్రావెల్స్ బంగ్లా వరకు జిల్లా ఎస్పీ స్వయముగా ద్విచక్ర వాహనము నడిపి ర్యాలీని నిర్వహించారు. కైకలూరు టౌన్‌లో హెల్మెట్లు ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి జిల్లా ఎస్పీ పోలీసులు ప్రజలతో కలిసి హెల్మెట్లు ధరించి బైకు ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే వారు రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది హెల్మెట్లు ధరించని వారు మృత్యువాత పడుతున్నారన్నారు. ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరే ముందు తమకంటూ ఒక కుటుంబం ఉందని, తమకి ఏమైనా ప్రమాదం/హాని జరిగితే, కుటుంబం అంతా బాధపడాల్సి వస్తుందనే విషయాన్ని గుర్తు తెచ్చుకోవాలన్నారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీస్ వారు అంటే భరోసా అని పోలీస్ అంటే తప్పు చేసినవారే తప్ప మరి ఇతరులు కాదని, ద్విచక్ర వాహనం వాడే ప్రతి ఒక్కరూ కూడా హెల్మెట్ ధరించాలని, మోటార్ సైకిల్ నడిపే వారిపై జరిమానా విధించకుండా వారితో హెల్మెట్ కొనిపించాలని,వివిధ ప్రాంతాలలో పశువులు బహిరంగంగా తిరగడంపై చర్యలు తీసుకుని గోశాలకు తరలించాలని తెలియచేశారు. ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒకచోట నుండి వేరొక చోట ప్రయాణ సాధనముగా ఎక్కువగా ద్విచక్ర వాహనాన్ని వాడుతున్నారని వాహనం కొనే సమయంలోనే హెల్మెట్ ను మోటర్ సైకిల్ ఏజెన్సీ వారు ఇస్తారని తెలిపారు. ద్విచక్ర వాహన నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కారులో ప్రయాణించేవారు వెనుక కూర్చున్న సీటు బెల్ట్ ను ధరించడం వలన ప్రమాద సమయాలలో అది కాపాడుతుందని తెలిపారు.

అనంతరం ఐజి కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్కు వెనుక భాగమున ప్రత్యేకముగా ఏర్పాటు చేయబడిన స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి సదరు ప్రాంతంలో మొక్కలను నాటినారు,షటిల్ బ్యాట్మెంట్ పోర్టును మరియు వాలీబాల్ కోర్టును ప్రారంభించి యువతతో ఉత్సాహంగా ఐజి,జిల్లా ఎస్పీ ఆటలు పోటీలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రావు,ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు,గన్ని వీరాంజనేయులు, ఎస్సీ స్టేట్ కో-ఆపరేటివ్ సెక్రెటరీ దాసరి ఆంజనేయులు,డిఎస్పీ డి శ్రావణ్ కుమార్, టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ ,రూరల్ ఇన్స్పెక్టర్ వి రవి కుమార్ ,టౌన్ ఎస్సైలు వెంకట్ కుమార్, శ్రీనివాస్ రూరల్ ఎస్సై రాంబాబు,పోలీస్ సిబ్బంది, కైకలూరు ప్రజలు పాల్గొన్నారు.2

# రహదారి భద్రతపై అవగాహన



**ఏలూరు,మేజర్ న్యూస్:** జాతీయ రహదారి భద్రతా మాస ఉత్సవాలుభాగముగా శనివారం కలపర్రు జాతీయ రహదారిపై రవాణా శాఖ తనిఖీ అధికారులు వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్మెట్‌ను ధరించి ద్విచక్ర వాహనాలను నడిపే వారికి,సీటు బెల్టును ధరించి కారును నడిపే వాహన చోదకులకు రవాణా శాఖ తనిఖీ అధికారులు గులాబి పువ్వులను అందించి ప్రశంసలు తెలియచేశారు. అదేసమయవలో హెల్మెట్ను,సీటు బెల్టు ధరించకుండా వాహనాలను నడిపే చోదకులను ఆపి వారికి హెల్మెట్,సీట్ బెల్టు ధరించడము వలన కలిగే ఉపయోగాలను,వాటిని ఉపయోగించడము వలన ప్రమాదాల తీవ్రతను తగ్గించు కోవచ్చునని తెలిపారు. వాహనదారులకు రహదారి భద్రతా నియమాలను తెలియచేసే రవాణా శాఖ కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో వాహన తనిఖీ అధికారులు జి.స్వామి, వై.ఎస్.వి. కళ్యాణి, పి.నరేంద్ర బాబు పాల్గొన్నారు.

# డిస్పోజబుల్ హోల్ సేల్ షాపులు, టిఫిన్ సెంటర్లను జేసి ఆకస్మిక తనిఖీ



భీమవరం,మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ ను నిరోధించడంలో ప్రతి ఒక్కరు ఎట్టి పరిస్థితుల్లో చేయి చేయి కలపాల్సిందేనని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం భీమేశ్వర ఆలయం చుట్టుపక్కల ఉన్న డిస్పోజబుల్ హోల్ సేలర్స్ షాప్స్, టిఫిన్ సెంటర్లను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా మున్సిపల్ అధికారులతో కలిపి తనిఖీ చేశారు. ఫిబ్రవరి 1 నుండి క్యారీ బ్యాగులు, డిస్పోజబుల్ టీ గ్లాసులు నిషేధాన్ని కచ్చితంగా అమలు చేస్తామని, నిబంధనలను అతిక్రమించి అమ్మకాలు జరిపితే అపరాధ రుసుముతో పాటు, చట్టబద్ధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. 120 మైక్రాన్స్ లోపు ఉన్న క్యారీ బ్యాగులు మాత్రమే వినియోగించాలని, గుడ్డ సంచులను, పేపర్ బ్యాగులను అమ్మకానికి అందుబాటులో ఉంచాలన్నారు. డిస్పోజబుల్ టీ గ్లాసులు ఎట్టి పరిస్థితుల్లో అమ్మ రాదని, గాజు గ్లాసులను, సిరామిక్ కప్పులను అమ్మకాలకు ఉంచాలన్నారు. టిఫిన్ సెంటర్లలో ప్లేట్స్‌లో వేసే పల్చటి పేపర్ను, ప్యాకింగ్ వినియోగించే ప్లాస్టిక్ కవర్లను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించరాదన్నారు. స్టీల్ ప్లేట్స్, మంచినీరు తాగడానికి స్టీలు గ్లాసులు అందుబాటులో ఉంచాలని, స్టీల్ ప్లేట్స్‌లో అవసరం అయితే అరిటాకు గాని, కుట్టిన ఇస్తరాకు గాని వినియోగించాలని తెలిపారు. అవసరమైతే చిన్న స్టీల్ గ్లాసును వెంట ఉంచుకోవాలని ఆరోగ్యంతో పాటు, శుభ్రత కూడా ఉంటుందని సూచించారు. షాపులు తనిఖీ సందర్భంలో మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సహాయ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, శానిటరీ వార్డ్ సెక్రటరీస్, తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు వెలుగు దీపంలా తయారవ్వాలి

– ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు



**దెందులూరు,మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ వెలుగు దీపంలా తయారయ్యి ఇతరులకు వెలుగు చూపించాలని ఆర్సిఎం ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు అన్నారు. శనివారం పోతునూరు ఆర్సిఎం చర్చిలో స్థానిక చర్చి ఫాదర్ తంబి రుంజల ఆధ్వర్యంలో ఆలయ పదవ వార్షికోత్సవ వేడుకలు నిత్య సహాయ మాత ఉత్సవాలు జరిగాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏలూరు పీఠాధిపతి జయరావు మాట్లాడుతూ లోకమాత మరి తల్లి స్ఫూర్తితో ప్రతి ఒక్కరు నిరంతర ప్రార్థన దేవునికి ఇష్టమైన జీవన విధానంలో జీవించాలన్నారు చీకట్లో ఎవరు ప్రవేశించకుండా వెలుగులో నడవాలన్నారు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం ఫాదర్ తంబి ఫాదర్ అమ్మన్ రాజ 20 మంది ఫాదర్లు తో కలిసి పీఠాధిపతి దివ్య పూజ వలి అర్పించారు నిత్య సహాయ మాత ఉత్సవాలకు విచ్చేసిన ఆయనను పోతూ నూరు ఆర్ సి ఎం సంఘ పెద్దలు సంఘస్తులు ఉపదేశీయులు ఉపాధ్యాయులు మరీయధళ సభ్యులు చిన్నారులు గ్రామస్తులు కలిశారు.ఉత్సవాలకు విచ్చేసిన పొలిమేర జయరావుకు పోతునూరు బస్టాండ్ సెంటర్ నుంచి ఆర్సీఎం చర్చి వరకు రోడ్డుకు రెండు వైపులా పూలు చల్లుతూ మేళతాళాలతో ర్యాలీగా ఘన స్వాగతం పలికారు.

## బకాయిల చెల్లింపునకు చర్యలు చేపట్టింది

– జేసి ధాత్రిరెడ్డికి ఎంపీ మహేష్ కుమార్ సూచన



**ఏలూరు,మేజర్‌న్యూస్:**లారీ యజమానుల బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. తమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు ఇప్పించాలని శ్రీ ఆంజనేయ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చింతలపూడికి చెందిన లారీ ఓనర్లు ఏలూరు క్యాంప్ కార్యాలయంలో ఎంపీని కలిసి విజ్ఞప్తి చేశారు. సార్వాకు సంబంధించి 17478.04 మెట్రిక్ టన్నుల ధాన్యం తమ అసోసియోషన్ ద్వారా లారీలతో తరలించగా రూ.1,18,97,070 లు రావలసియున్నదని ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. తమకు రావలసిన బాకాయిలను ఇప్పించాలని కోరారు.తక్షణం స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ విషయాన్ని ఫోన్ ద్వారా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డికి వివరించారు. లారీ యజమానుల బకాయిలు త్వరగా చెల్లించాలని జాయింట్ కలెక్టర్ కు ఎంపీ సూచించారు. ప్రభుత్వ నుంచి నిధులు విడుదల చేశారని, లారీ యజమానుల బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

## నిత్యాన్నదాన ట్రస్టుకు ఒక రూ.1లక్ష విరాళాం



**ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్నవెంకన్న ఆలయ ఒకుళ్ళమాత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు శనివారం ఉదయం ఏలూరుకు చెందిన ఇమ్మని సత్యనారాయణమూర్తి కుటుంబ సభ్యులు 1లక్ష 116రూపాయల విరాళాన్నిఆలయ సిబ్బందికి అందించారు. దాతకు ఆలయ సూపరింటెండెంట్ అగ్రీవాచారి బాండు పత్రాలను,ప్రసాదాలను అందించి స్వామి వారి దర్శన ఏర్పాట్లను చేసి అభినందనలు తెలిపారు.